తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

బుధవారం
22 ఏప్రిల్ 2026

Follow :




## మహిళ, ఇద్దరు చిన్నారులు అదృశ్యం




**రేవల్లి, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** కుటుంబ కలహాలతో మహిళ అదృశ్యమైన ఘటన రేవల్లి మండలంలో చోటుచేసుకుంది. రేవల్లి గ్రామానికి చెందిన రాధిక (26), ఈమెకు ఇద్దరు చిన్నారులు ఉన్నారు. తేదీ 19.04.2026 ఉదయం నుండి అదృశ్యమయ్యారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, రాధిక తన అత్త ఈరమ్మ, మామ నాగన్న, బావ శేఖర్‌లతో ఆస్తి విషయంలో గొడవ జరిగింది. ఉదయం 9 గంటల సమయంలో తన తండ్రికి ఫోన్ ద్వారా తెలిపింది. తర్వాత ఆమెను కలిసేందుకు తండ్రి రేవల్లి గ్రామంలోని ఆమె ఇంటికి వెళ్లగా, రాధికతో పాటు ఆమె ఇద్దరు పిల్లలు కనిపించలేదు. బంధువుల ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో వెతికినా వారి ఆచూకీ లభించకపోవడంతో రేవల్లి పోలీస్ స్టేషన్‌లో సోమవారం రాధిక తండ్రి ధేషి నాగన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేవల్లి ఎస్సై రజిత తెలిపారు.

## మాసాయిపేటలో యువకుడు హత్య



**వెల్దుర్తి ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** కల్లు దుకాణం లో జరిగిన ఘర్షణ ఓ యువకుడి హత్యకు దారి తీసింది వివరాల్లోకి వెళితే ఈ సంఘటన మసాయిపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మాసాయిపేట గ్రామానికి చెందిన గుడ్డి దశరథ (45)సోమవారం రాత్రి కల్లు తాగేందుకు దుకాణానికి వెళ్లాడు. అదే సమయంలో అక్కడే ఉన్న వడ్డే శ్రీకాంత్ మద్యం మత్తులో అల్లరి చేస్తూ సీసాలు పగులగొడుతుండగా, దశరథ అడ్డుకున్నాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చెలరేగి ఆగ్రహానికి లోనైన శ్రీకాంత్ సీసాతో దశరథ తలపై బలంగా దాడి చేశాడు. తీవ్ర గాయాల కారణంగా దశరథ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగగా పోలీసులు వారికి నచ్చజెప్పి మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.

## అంబులెన్సులోనే ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం

**108 సిబ్బందిని అభినందించిన కుటుంబ సభ్యులు మండల ప్రజలు**



**ఖిల్లా ఘనపురం, 21 ఏప్రిల్ (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం ఆపదలో ఎక్కడ ఉన్న ఒక్క ఫోన్ కాల్ తో మన ముందు వాలే 108 అంబులెన్సు ఎక్కడ ఏ ప్రమాదం జరిగిన క్షతగాత్రులను సమీప దవాఖానకు చేర్చి ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్న 108 అంబులెన్సు, సిబ్బంది అందులో భాగంగానే మంగళవారం మండల పరిధిలోని ఉప్పరిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి 21 ప్రసవ నొప్పులు రావడం గ్రామస్థులు 108 కు ఫోన్ చేశారు గ్రామానికి చేరుకున్న అంబులెన్సు లో ప్రసవ నొప్పులతో బాధ పడుతున్న లక్ష్మి ని 108 సిబ్బంది బండి లో తీసుకొని మండల కేంద్రానికి వచ్చే ఉప్పరిపల్లి సోలిపూర్ మార్గ మధ్యంలోనే లక్ష్మీకి ప్రసవ నొప్పులు అధికం అవడంతో గమనించిన సిబ్బంది ఈ.ఎం.టి. భార్గవి పైలెట్ శ్రీనివాసులు వెంటనే ప్రాథమిక వైద్యం చేసి లక్ష్మి కి నార్మల్ డెలివరీ అయ్యేలా సిబ్బంది కష్టపడ్డారు, ఆడబిడ్డ పుట్టింది. అనంతరం మండల కేంద్రంలో ని ప్రభుత్వ దవాఖాన లో అడ్మిట్ చేశారు,తల్లి బిడ్డ క్షేమం గా ఉన్నారని మార్గ మధ్యలో నొప్పులతో బాధపడుతున్న లక్ష్మీకి అంబులెన్సు లోనే డెలివరీ చేయాల్సి వచ్చింది అని 108 సిబ్బంది భార్గవి పైలెట్ శ్రీను తెలిపారు. అనంతరం మండల కేంద్రానికి సమీపంలో వెంకటమ్మ పల్లి గ్రామానికి చెందిన నగేష్ అనే వ్యక్తి కి ద్విచక్ర వాహనం లో వెళ్తుండగా ఎదురుగ వస్తున్న మరో ద్వి చక్ర వాహనము రెండు డికొని నగేష్ కు కాలు విరగడం విషయం తెలుసుకున్న 108 సిబ్బంది అదే అంబులెన్సు లో మెరుగైన వైద్యం కోసం మహబూబ్నగర్ జిల్లా అసుపత్రి కో తీసుక వెళ్లారు ఒకే రోజు గంట వ్యవధిలో రెండు ఇన్సిడెంట్స్ లను ఆపదలో క్షతగాత్రులను ఆదుకున్న 108 సిబ్బందికి స్థానిక వైద్య సిబ్బంది మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టాలి

### నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 21(జనంసాక్షి) :** జిల్లాలో నమోదు అవుతున్న ఆయా కేసుల్లో అధికారులు పకడ్బందీగా పారదర్శకంగా విచారణ చేపట్టాలని, అందుకు క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ను పెంపొందించుకోవాలని, ప్రతి కేసును లోతుగా విచారణ చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీస్ అధికారులకుతెలియజేశారు. మంగళవారం రోజు జిల్లా పోలీసు అధికారులు డీఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ కార్యాలయంలో నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. అందులో బాగంగా ముందు గా జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లలో పెండింగులో ఉన్న కేసుల వివరాలను,యు ఐ కేసులను అడిగి పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగులో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి కృషి చేయాలని, ప్రాపర్టీ నేరాలను లోతుగా విచారణ చేపట్టి నేరస్తులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయాలని తెలిపారు. నేరాల నియంత్రణ పై దృష్టి సారించాలని, మహిళా, బాలికల నేరాల పై కఠిన చర్యలు తీసుకోవాలని, ముందస్తు నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో బాధితులకు మరింత సౌకర్యం కల్పించడం కోసం ఇంటి వద్దకు వెళ్లి ఆన్ సైట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలి అని సూచించారు. ప్రతి కేసు విచారణలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేసుకొని పకడ్బదీగా విచారణ చేపట్టాలని, పార్ట్-1, పార్ట్-2 స్టేట్మెంట్ రికార్డ్,సి డి ఎఫ్ ఫీల్ చేయుట, పోటో స్ , ప్రాపర్టీ సీజ్, నిందితుల వివరాలు ఎంట్రి చేయట, రిమాండ్ డైరీ చార్జి షీట్ ఫీల్ చేయుట తదితర అంశాల పై ఆయా కేసులలో ఫైల్‌లను పరిశీలించి ఎస్‌ఎచ్ఓ లకు తగు సూచనలు చేశారు. జిల్లాలో గుర్తించిన హాట్ స్పాట్స్ లలో ప్రమాదాలు జరుగుకుండఆర్ అండ్ బి వారితో మాట్లాడి అవసరమైన సిగ్నల్, ఇతర మార్పులు చేర్పులు చేపట్టాలని సూచించారు. ఎస్సై లు తప్పని సరిగా గ్రామాలను సందర్శించాలని, ప్రతి రోజు రోల్ కాల్ ఎర్పాటు చేసి విధుల పట్ల ఎలా ముందుకు వెళ్ళాలో సూచనలు చేయాలనీ అన్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్తులకు శిక్షలు పడేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. బ్లూ కోల్ట్స్,పెట్రోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను ఖచ్చితంగా పాటించేలా అధికారులు ఎప్పటికప్పుడు వారికి తగు సూచనలు చేయాలని అదేశించారు. ఓ. ఈ లు ఎవరు కుడా పెండింగ్ లో ఉంచుకోవద్దు అని, ఆయా వర్టికల్ కు సశీబందించి సిబ్బంది పనితీరును రోజు వారిగా సమీక్షించుకోవాలని ఎస్సై లకు సూచించారు. ప్రాపర్టీ నేరాల పై నిఘా ఉంచి దృష్టి సాధించాలని అన్నారు. నేరాల నియంత్రణలో చేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. 5ఎస్ విధానంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలని,ఫైళ్లను క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. ఈ సమావే శంలో డీఎస్పీ లు నల్లపు లింగయ్య , మహేష్, సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదులు, ఎస్సై లు వెంకటేశ్వర్లు, రాజు, విజయ్ కుమార్ , బాలరాజు, వెంకటేష్ గౌడ్, రమేష్, భాగ్య లక్ష్మి రెడ్డి, అశోక్ బాబు, నవీద్, నరేష్ , విజయ్ భాస్కర్, పురుషోత్తం, శ్రీనివాసులు, సునీత, గాయత్రి, రేవతి, మహేశ్వరి, స్టేషన్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

## జీడిపల్లి గ్రామ శివారులో బాంబుల మోత

- పర్మిషన్ లేకుండా అక్రమ పేలుడు పదార్థాలు వినియోగం
- పంట పొలాల్లో పేలుళ్లు.. రైతుల భవిష్యత్తు అస్తవ్యస్తం
- సార్లు.. అక్రమ బ్లాస్టింగ్లపై చర్యలు తీసుకోండి

**కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 21 (జనంసాక్షి)**

అంతా మా ఇష్టం మేము ఆడింది ఆట పాడింది పాట అక్రమార్గమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అక్రమార్కులు ఎలాంటి పర్మిషన్లు లేకుండా పంట పొలాలలో పేలుడు పదార్థాలను వినియోగిస్తూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నారు. కల్వకుర్తి మండల జీడిపల్లి గ్రామ శివారులో రైతు పొలంలో విద్యుత్ థర్మల్ ప్లాంట్ ప్రాజెక్టులో భాగంగా 12 ఫీట్లు వెడల్పు18 ఫీట్ల ఎత్తులో భూమి అనుసరించి(పిల్లర్)ను ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తున్నారు. ఇలాంటి ప్రమాదకరమైన పేలుడు పదార్థాలను పోలీసు,గనులు, భూగర్భశాఖ నుంచి ఎలాంటి లైసెన్స్‌ల అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వినియోగిస్తున్నారు. జీడిపల్లిలో పేలుడు పదార్థాలతో బ్లాస్టింగులు ఎదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. లోకల్ నాయకుల అన్నదండలతో తెగబడుతున్నారు. అధికారులకు తెలిసి కూడా తెలియనట్టుగా వ్యవహరించడం పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

**పొలాల్లో పేలుళ్లు... రైతుల భవిష్యత్తు అస్తవ్యస్తం**

బ్లాస్టింగ్ వల భూమి కనిపించి పోవడంతో నేలలో ఉన్న సూక్ష్మజీవులు నశిస్తాయి. ఇవే పంటలకు పోషకాలు అందించడంలో కీలకం. అవి లేకపోతే నేల శక్తి తగ్గిపోతుంది. దీని వల్ల బోరు బావులు కూడుకపోయే ప్రమాదం వటిల్లుతుంది. పంటలకే కాకుండా మనుషుల ఆరోగ్యానికీ ప్రమాదం. దిగుబడి తగ్గి రైతుకు నేరుగా ఆర్థిక నష్టం వస్తుంది. పరిసర జీవ వ్యవస్థ నష్టం. పాములు, పురుగులు, ఎలుకలు వంటి జీవులు చనిపోవడం లేదా పారిపోవడం జరుగుతుంది. ఇన్ని విధాలుగా నష్టాన్ని చేకూర్చే ఈ నిషేధిత బ్లాస్టింగ్‌ను వెంటనే ఆపివేయాలని రైతులు, ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

**పట్టించుకోని ఉన్నతాధికారులు**

పట్టించుకోవలసిన అధికారులు చూసి చూడనట్టుగా



వ్యవహరించడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. పేలుడు పదార్థాలు అసాంఘి శక్తులకు చేరితే ప్రమాదకరమని తెలిసికూడా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పేలుడు పదార్థాలపై నిఘా కొరవడింది. గత కొన్ని రోజులుగ కల్వకుర్తి మండల పరిధిలోనీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, గనులు, భూగర్భ శాఖ అధికారులు గ్రానైట్ క్వారీలో వినియోగించే పేలుడు పదార్థాలైన గన్‌పౌడర్ సరఫరా చేసే సమయంలో ఎంత కొనుగోలు చేశారు? ఎవరెవరికి? ఏ మేరకు విక్రయించారు? సమయం, తేదీతో సహా రికార్డులు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ రికార్డులను పోలీసులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుంది. ఇంత పకడ్బందీగా నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకపోవడంతో పేలుడు పదార్థాలతో ఇష్టారాజంగా వ్యవహరిస్తున్నారు. అధికారుల చర్యలు మాత్రం శూన్యంగానే కనిపిస్తున్నాయి.

# చేనేతలకు చెక్కుల పంపిణీ



**నారాయణపేట ఏప్రిల్ 21(జనంసాక్షి):** నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆస్పత్రి డెవలప్ కమిటీ సభ్యులు మాజీ డిసిసి అధ్యక్షుడు కే.శివకుమార్ రెడ్డి చేనేత కార్మికులకు చెక్కులను పంపిణీ చేశారు. నారాయణ పేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణపేట నియోజ కవర్గానికి చెందిన 889 మంది నేతన్నలకు నేతన్న భరోసా కింద 26 లక్షల 91 వేల రూపాయల విలువ చేసే చెక్కులను, నేతన్న బీమా పథకం కింద 5 మందికి 25 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్, ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్, కౌన్సిలర్స్ గొల్ల రవి, రాజేష్ ఘట్, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# ఇండ్ల గణన అంతా సిద్ధం..

**- సర్వే సామాగ్రి పంపిణీ చేసిన తహసిల్దార్**



**మల్దకల్ ఏప్రిల్ 21(జనంసాక్షి) :** గుణాత్మకమైన,ఖచ్చితమైన,సమగ్ర సమాచార సేకరణకు సహానుభూతి, సత్సంబంధాలు,సమాచార గొప్యత అనే అంశాలు కీలక పాత్ర పోషిస్తాయని మల్దకల్ తహశీల్దార్ ఝాన్సిరాణి అన్నారు.మూడు రోజుల జరిగిన గ్రామాలలో ఎన్యుమరెటర్లు, సూపర్వైజర్ల శిక్షణా కార్యక్రమం మంగళవారం ముగింపు సమావేశంలో శిక్షణార్థులు మాట్లాడుతూ ఇండ్ల జాబితా ఇండ్ల గణనకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన ఏర్పడిందని, శిక్షణాలో థియరీ మాత్రమే కాకుండా ట్రైనర్ లు నరేష్, రామాంజనేయులు గౌడ్‌లు ప్రాక్టికల్ గా 24 ఇండ్లను సర్వేచేయించడం ద్వారా సందేహాలన్నీ నివృత్తి అయ్యాయని, వచ్చేనెల 11 తేదీన ప్రారంభమయ్యే కార్యక్రమానికి అంతా సిద్ధంగా ఉన్నామని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఎన్యుమరేటర్, సూపర్వైజర్లకు సర్వే సామాగ్రి, గుర్తింపు కార్డులు సరఫరా చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి హరికృష్ణ,టెక్నికల్ అసిస్టెంట్ గోపాల్,ఎన్యుమరెటర్లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జెసి



**మల్దకల్ ఏప్రిల్ 21(జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ (రెవిన్యూ) వి లక్ష్మీనారాయణ తనిఖీ చేశారు.భూభారతి,భూ సమస్యలను,సాదా బైనాలను దరఖాస్తులను పెండింగ్లో లేకుండా ఎప్పటికప్పుడుపరిష్కరించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.గ్రామంలోని జిపిఓలు అందుబాటులో ఉండి రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు.తాసిల్దార్ కార్యాలయంలో గదుల కొరత ఉండటం వల్ల ఇబ్బందిగా ఉందని,సమావేశాలు జరిగినప్పుడు ఇబ్బందిగా ఉందని జిపిఓలు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసు కొచ్చారు. ఇప్పటివరకు ఆ గ్రామాల రైతులు సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్క రించడం జరుగుతుందని,రైతులకు కూడా ఇబ్బంది కలగకుండా చూస్తున్నామని ఆమె జాయింట్ కలెక్టర్ వివరించారు.అనంతరం తాసిల్దార్ ఝాన్సీ రాణి కలెక్టర్ జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీనారాయణను శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహేందర్,ఎమ్మార్వై రవితేజ, సీనియర్ అసిస్టెంట్ కరీం తదితరులు ఉన్నారు.

# జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలి

**- మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందాలి**
**- విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్**



**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 21 (జనం సాక్షి):** జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాలు, రెసి డెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో సంక్షేమ వారోత్సవాలు విజయవంతంగా కొన సాగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తేదీ 20 నుండి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా మరికల్ సోషల్ వెల్ఫేర్ పాఠశాల, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు అలాగే జూనియర్ కళాశాలలో సంక్షేమ వారోత్సవాలు సమర్థవం తంగా నిర్వహించాలని, కిచెన్‌తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంటగది, స్టోర్ రూమ్, రైస్ రూమ్‌లో బియ్యం చూసినారు, డైనింగ్ హాల్ తో పాటు పరిసరాలను పరిశీలించారు.ఫ్యాన్స్ లైట్స్ అన్ని ఉన్నాయ్ ప్రిన్సిపల్‌నీ అడిగినరూ. బిల్డింగ్ మొత్తం తిరిగి చూసినారు.మెనూను తప్పక పాటించి పిల్లలకు సమయానికి ఆహార పదార్థా లను అందించాలని సూచించారు. ఈ సందర్భంగ విద్యార్థులు లక్ష్యం తో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవా లని ఆకాంక్షించి విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, ప్రిన్సిపాల్ తాసి ల్దార్ పిఆర్ఈఈ ఎంపీడీవో టీచర్లు, సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించండి : అడిషనల్ కలెక్టర్ శ్రీను



**నారాయణపేట ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తేనే రైతులకు లబ్ది కలుగుతుందని నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీను అన్నారు. మంగళవారం నారాయణపేట పిఏసిఎస్ ఆధ్వర్యంలో సింగారం చౌరస్తాలో వరి కొను గోలు కేంద్రాన్ని ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయిస్తే గిట్టుబాటు ధర లభిస్తుందని బోనస్‌గా క్వింటాలుకు 5వందలు లభిస్తాయని అన్నారు.కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం సైదులు, డిఎస్ఓ శ్రీని వాసులు, డిసిఓ ప్రసాద్ రావు, పిఏసిఎస్ ఇంఛార్జి ఆంజనేయులు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ లావణ్య, డిటి కాలప్ప, సింగారం సర్పంచ్ కె నాగిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కె.శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ కార్యదర్శి అశోక్ కుమార్,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ఖిల్లా ప్రభుత్వ దవాఖానలో 18 లక్షల అదునాతన ఎక్సరే యంత్రం

**- ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ఖిల్లా కాంగ్రెస్ మండల నాయకులు**



**ఖిల్లా ఘనపురం, 21,ఏప్రిల్, (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రం లోని స్థానిక ప్రభుత్వ దవాఖానలో స్థానిక నాయకులు ఆగారం ప్రకాష్ వినతి మేరకు ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి చొరవతో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో మాట్లాడి ఖిల్లా దవాఖానకు విలువైన 18 లక్షల ఎక్సరే యంత్రం ప్రభుత్వం చే మంజూరు చేయించడం జరిగింది అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి కి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాయి చరణ్‌రెడ్డికి రుణపడి ఉంటామని ఆగారం ప్రకాష్ అన్నారు, త్వరలోనే ఎక్సరే యంత్రం ప్రజలకు అందుబాటులో ఉంటుంది అని మంగళవారం స్థానిక ప్రభుత్వ దవాఖానను ఎక్సరే ఉండే గదిని స్థానిక నాయకులు కాంగ్రెస్ మండల నాయకులు , క్యామా రాజు, శ్రీరాములు, లచ్చి రెడ్డి లతో కలసి పరిశీలించారు, ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు లింగ స్వామి, బాలరాజు,ముజహీద్,వడ్డే మధు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**ఇటిక్యాల, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** ఇటిక్యాల గ్రామానికి చెందిన జిల్లా దివ్యాంగుల సేవా సంఘం సభ్యులు పంక్చర్ నాగరాజు అనా రోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసు కున్న దివ్యాంగుల సేవా సంఘం జిల్లా అధ్య క్షుడు టెంకాయల చంటి, సభ్యులు మంగళ వారం ఇటిక్యాల గ్రామానికి చేరుకొని నాగ రాజు మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తమ వంతు చేయూతగా రూ.10000 ఆర్థికసాయం అందజేయడంతో పాటు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండల అధ్యక్షుడు వెంక టేష్, లక్ష్మీనారాయణ, జయసింహ, బీసమ్మ ఉన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో వ్యక్తి మృతి... ఇద్దరికీ గాయాలు

**- భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు**



**రేవల్లి, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** కూరగాయ ల కోసం సంతకు వెళుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన పొలికపాడు గ్రామంలో చోటుచేసు కుంది. స్థానిక ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయం త్రం 04:00 గంటల సమయంలో పొలిక పాడు గ్రామానికి చెందిన కావలి గంగయ్య (55), సంతకు కూరగాయలు తీసుకురావడానికి తన ద్విచక్ర వాహనంపై బుద్ధారం గ్రామానికి వెళ్తుండగా పొలికపాడు గ్రామం దాటిన తర్వాత రైస్ మిల్లు దగ్గర ఎదురుగా ముడవ శ్రీను, ఈశ్వర్ అనే ఇద్దరు వ్యక్తులు వారి ద్విచక్ర వాహనంపై గోపాల్‌పేట నుంచి పోలికపాడు వైపు అతివేగంగా వెళ్తూ కావలి గంగయ్యను ఢీకొట్టగా ఇరువురికి గాయాలు అవ్వడంతో గంగయ్యను ఆస్పత్రి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతుని భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు గోపాల్ పేట ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

# కేజీబీవీలో హెల్త్ క్యాంప్



**మల్దకల్ ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** ప్రజా పాలనాప్రగతి ప్రణాళిక భాగంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరోగ్య క్యాంపు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారంఆరోగ్య క్యాంపును మండల వైద్యాధికారిణి డాక్టర్ స్వరూప రాణి ఆధ్వర్యంలో నిర్వహిం చారు.ఈ ఆరోగ్య క్యాంపులో కేజీబీవీ విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు చేసిఅవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా సరఫరా చేయడం జరిగింది. దీనితోపాటు పరిసరాల పరిశు భ్రతలో భాగంగా ఏసీఎం స్ప్రే ఏఎల్ ఓ ఆపరేషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్య సిబ్బంది,గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ,పంచాయతీ కార్యదర్శిమాబి, కేజీబీవీ ఎస్ ఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

**- విద్యార్థుల ప్రగతిపై ప్రభుత్వ విప్**



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 21 (జనంసాక్షి);**జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 19,775 మంది విద్యార్థులు చదువుతున్నారని, మొత్తం 192 ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్‌ఔట్‌లను తగ్గించి, నమోదు (ఎన్రోల్మెంట్) శాతాన్ని పెంచాలని సూచించారు. విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రావీణ్యంతో తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, భవిష్యత్తులో ఆధునిక సాంకేతికత, యంత్రాల ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో చదువుతో పాటు మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించాలని అన్నారు. అపజయాల సమయంలో విద్యార్థులకు అండగా నిలిచి, సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని సూచించారు. విద్యార్థులకు సోషల్ బిహేవియర్, కుటుంబ విలువలు, ఇతరులతో వ్యవహరించే నైపుణ్యాలపై అవగాహన కల్పించాలని, శారీరక శిక్షలు కాకుండా సరైన మార్గదర్శకంతో వారిని సరిదిద్దాలని పేర్కొన్నారు. టీచర్ తలిస్తే రాయిని కూడా వజ్రంగా మార్చగలరు అంటూ ఉపాధ్యాయుల పాత్రను కొనియాడారు.డిజిటల్ బోర్డులు, డిజిటల్ పాఠ్యపుస్తకాల వినియోగంతో విద్యార్థుల ఫలితాలు గణనీయంగా మెరుగయ్యాయని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత శాతం 50% నుంచి 94% వరకు పెరిగినట్లు వెల్లడించారు. శతశాతం కార్యక్రమాన్ని 8, 9 తరగతులకూ విస్తరించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, పాఠశాలల ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవసరాల కోసం ప్రత్యేక ఫారమ్ రూపొందించామని, అవసరాలను తెలియజేయాలని సూచించారు. అవసరమైన నిధులను సమీకరించడం తన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టించగలరని, దీనికి యన్ యమ్ యమ్ స్ పరీక్షల ఫలితాలే నిదర్శనమని తెలిపారు. ట్రిపుల్ ఐటీ శిక్షణలో భాగంగా ఉదయం 5 గంటల నుంచే బోధన నిర్వహించిన ఉపాధ్యాయుల నిబద్ధతను ప్రశంసించారు. గవర్నమెంట్ బాలికల జూనియర్ కాలేజీలో 992 మార్కులు సాధించడం లెక్చరర్ల కృషి ఫలితమని పేర్కొన్నారు.జిల్లా విద్యాధికారి ఎ.యం.ఓ సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పాఠశాలల సమస్యలపై పూర్తి వివరాలు అందిస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు వృత్తిపరమైన కోర్సులపై దృష్టి పెట్టేలాగా ప్రోత్సహించాలని, ఈ సంవత్సరం వోకేషనల్ కోర్సుల్లో 1000 మందికి పైగా విద్యార్థులు చేరినట్లు తెలిపారు. ఏ టి సి సెంటర్‌లో 340 మందికి అంతర్జాతీయ ప్రమాణాల శిక్షణ అందుతున్నదని చెప్పారు. పాలిటెక్నిక్ కళాశాలలో మంచి సాంకేతిక విద్యా అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. 8,9,10 తరగతుల విద్యార్థులు గణితం, సైన్స్ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్యా, పారిశ్రామిక పరమైన పర్యటనలకు కోసం ఎస్‌డీఎఫ్ నిధులతో ఒక బస్సు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని, ఈ విద్యా యజ్ఞానికి అందరూ చేయూత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ఎ.ఎం.ఓ దుంకుడు శ్రీనివాస్, సి.యం.ఓ సుధాకర్ రెడ్డి, జగపతి రావు, ఫరూక్ హుస్సేన్, వెంకట నర్సయ్య, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ పాల్గొన్నారు.



# ఖిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత తీర్చాలి

**- బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్**






**ఖిల్లా ఘనపురం,ఏప్రిల్ 21 (జనంసాక్షి);** ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రయాణికుల ప్రాంగణంలో మంగళవారం బిజెపి మండల నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి యొక్క సమస్యలపై ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బుచ్చి బాబు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి సి. ఎచ్. సి. లో 24 గంటలు డాక్టర్లు ఉండాలి అని 108 అంబులెన్స్ ఏర్పాటు చెయ్యాలని ల్యాబ్ టెక్నీషియన్స్ నియామకం, పి. ఎచ్. సి. ని పునరుద్ధరించాలనీ అన్నారు, అలాగే గత మూడేళ్ల క్రితం కర్నే తండాలో కేంద్ర నిధులతో నిర్మించిన ఆసుపత్రిని పునరుద్ధరించాలి, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేయడం జరిగింది.
అనంతరం తశిల్దార్ కార్యాలయం బిజెపి మండల నాయకులు చేరుకొని వినతి పత్రాన్ని నాయబ్ తశిల్దార్ లక్ష్మికాంత్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్ ,ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శివ శంకర్, జిల్లా కౌన్సిల్ నెంబర్ సత్యనారాయణ, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బెన్నూరు ఆశన్న, మండల ప్రధాన కార్యదర్శులు గోపాల్ రెడ్డి, కోరిగెల గోపి ముదిరాజ్, మాజీ సర్పంచ్ బాల ఆంజనేయులు గౌడ్, పరమేష్, మాసయ్య, చెన్నయ్య సాగర్ ,మండల నాయకులు చక్రవర్తి గౌడ్, రామచంద్రయ్య, బెస్త యాదగిరి, ఆంజనేయులు విష్ణు, నరసింహ, గణేష్ గౌడ్ రాములు, రాము ,పురుషోత్తం కుంభం రమేష్ పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమోద్‌కుమార్‌కు ఉత్తమ అవార్డు

**ఊరుకొండ ఏప్రిల్ 21, (జనంసాక్షి) ;**
ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఊరుకొండ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమోద్ కుమార్ కు ఉత్తమ అవార్డు లభించింది. మండల కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్‌ల విధులు నిర్వహిస్తున్న ప్రమోద్ కుమార్ జిల్లాలోనే ఎక్కువ మంది ఉపాధి కూలీలకు ఎన్ఎంఎంఎస్ నమోదు చేసినందున డీఆర్డీఓ చిన్న ఓబులేష్ ప్రమోద్ కుమార్ ను అభినందించి పూలమాలు శాలువాలతో సత్కరిం చారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమోద్ కుమార్ను సన్మానించి వెయ్యి రూపాయల నగదును డీఆర్డీఓ అందజేసి మాట్లాడారు. కష్టపడి పని చేస్తే ఫలితం దానంతట అదే లభిస్తుందన్నారు. గ్రామాల్లో ఉపాధి కూలీలను పెంచాలని కోరారు. మండలంలో ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ తమ విధి సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఎంపీఓ లక్ష్మణ్, టెక్నికల్ అసిస్టెంట్లు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులున్నారు.



## భారత్ మాల అండర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు 65వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష



**గట్టు,ఏప్రిల్ 21 (జనంసాక్షి) ;** గట్టు మండలం రాయపురం స్టేజ్ 214/100 భారత్ మాల రోడ్డు కలుస్తున్న దగ్గర అండర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు మరియు గట్టు మండలం అప్రోచ్ కనెక్షన్ రోడ్డుకు మాజీ సింగల్ విండో చైర్మన్ గొల్ల రాముడు ఆధ్వర్యంలో నడుస్తున్న రిలే నిరాహార దీక్షలు 65 వ రోజుకు చేరుకుంది. గట్టు మండలానికి ఈ రోడ్డు వచ్చినప్పటికీ మండలము నుంచి 500 ఎకరాల సుమారు భూమిని ఇచ్చినప్పటికీ మండలానికి ఎలాంటి ఉపయోగం లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు, ఇందువాసి గ్రామాల నుంచి ప్రజలు మద్దతునిస్తూ మండల అభివృద్ధిని ఆటంక పరచడానికి ఇప్పుడు ఏర్పాటు చేసిన అండర్ బ్రిడ్జి ఉందని హెవీ వెహికల్స్, వరి కోత మిషన్ లాంటివి ఈ బ్రిడ్జిలో వెళ్లడానికి వీలుకాదు బ్రిడ్జ్ హైట్ కూడా తక్కువగా ఉన్నది ఎదురెదురు వాహనాలు వచ్చినచో ఎల్ పొజిషన్లో ఉండడంతో రెండు వాహనాలు కూడా వెళ్ళవు ఇట్టి విషయాన్ని పరిగణించి సంబంధిత పై అధికారులు ఎన్ హెచ్ ఎ ఐ వాళ్ళు త్వరగా స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందువాసి ప్రజలు రాయపురం నుండి గౌండ్ల మాదేవప్ప, అమ్మన్న గౌండ్ల వెంకటన్న, గౌవుల వీరేష్, వార్డ్ నెంబర్ తిమ్మప్ప, జనార్ధన్ కృష్ణయ్య, సాలె కర్రెప్ప, నరసప్ప, సుధాకర్, ఓబులేసు గౌల దుబ్బ వీరేషు, డొల్ల కర్రెప్ప,నర్సింలు,ఆనందు, కావలి నరసింహులు,కర్రెప్ప మరియు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత



**వీపనగండ్ల ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** వీపనగండ్ల మండల గోపాల్ దీన్నె గ్రామంలో ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత పంపిణి చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండడం ద్వారా ప్రతి ఒక్కరూ ఓఆర్ఎస్ ప్యాకెట్లు నీళ్లలో కలుపుకొని తాగాలి అన్నారు.ఎండ వేడి లేకుండా తాగే నీరు,ఇతర సౌకర్యాలు ఉండే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. ప్రజలు ఎండ దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటయ్య,గ్రామ కార్యదర్శి కర్ణాకర్, సీనియర్ మేట్ శేఖర్ రెడ్డి ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**గట్టు, ఏప్రిల్ 21 (జనంసాక్షి);** గట్టు మండలం బలిగెర ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉపాధ్యాయులైనటువంటి విద్యార్థులు ఎంతో చక్కగాపాఠాలు బోధించారు .కార్యక్రమంలో పాఠశాల నాగమణి మేడం మాట్లాడుతూ ఉపాధ్యాయులైనటువంటి విద్యార్థులు చాలా మంచిగా పాఠాలు బోధించారని అభినందించారు. భవిష్యత్తులో కూడా క్రమశిక్షణతో మెలిగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఇందులో భాగంగా కలెక్టర్ విల్సన్, డీఈవో ఏంజెల్ , ఎంఈఓ సంపత్, పాఠశాల హెడ్మాస్టర్ యశ్వంత్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవి, తదితరులు పాల్గొన్నారు.

## చింతల ఆంజనేయ స్వామి సన్నిధిలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** వనపర్తి పట్టణం చింతల ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి, సుఖసంతోషాల కోసం స్వామివారిని ప్రార్థిస్తూ ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. కౌన్సిలర్ స్పీకర్ గౌడ్,రాము,స్థానిక నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

## కున్సీలో చదువుల పండగ... విద్యార్థుల అద్భుత ప్రతిభ

**కృష్ణ, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** కృష్ణా మండల కున్సి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మంగళవారం "చదువుల పండుగ 2.0 కార్యక్రమం నిర్వహించారు. యుపిఎస్ స్థాయిపోటీలలో జడ్పీహెచ్ఎస్ కున్సీ విద్యా ర్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ ప్రతిభతో నాలుగు విభాగాలలో ప్రథమ స్థానాలు సాధించి పాఠశాలకు గౌరవం తెచ్చారు.విజేతలుగా క్విజ్ కాంపిటేషన్ లో 1వ బహుమతి అక్షయ్ ఉజ్వల్,గణిత ప్రతిభ పోటీలో 1వ బహుమతి అక్షయ్ ,తెలుగు పఠన పోటీ 1వ స్థానం సుధా, ఆంగ్లం స్పెల్ బి1వ స్థానం నల్లే ఉజ్వల్ గెలుపొందారు.విద్యార్థులకు మండల విద్యాధికారి నిజాముద్దీన్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెంటార్ టీచర్లు నరేందర్ , సత్యనారాయణ రెడ్డి , రిసోర్స్ పర్సన్స్ రాఘవేంద్ర, కళ్యాణి, రిషిక, సుష్మా, అనిల్, సి అర్ పి ఆమీన్ రెడ్డి , అలాగే మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల పట్టుదల, కృషిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు హృదయపూర్వకంగా అభినందించారు.ముందున్న రోజుల్లో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలనీ ఆకాంక్షించారు.

## అంగన్వాడీలో సృజనాత్మకతకు పెద్దపీట

**- పూర్వ ప్రాథమిక విద్యతో గట్టి పునాది**
**- చిన్న చల్మెడ సర్పంచ్ రుద్ర గాయత్రి**




**మునిపల్లి, ఏప్రిల్ 21(జనంసాక్షి) :** బడిమెట్లు ఎక్కేలోగా పిల్లలు స్వతహాగా బొమ్మచూసి బోలెడు విషయాలు చెప్పేలా అంగన్వాడి కేంద్రాలలో సృజనాత్మకతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చిన్న చల్మెడ సర్పంచ్ రుద్ర గాయత్రి పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో వార్షికోత్సవ దినోత్సవ సంబరాలు, గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ రుద్ర గాయత్రి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు రుద్ర కృష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల నైపుణ్యాన్ని వెలికితీసేలా ప్రభుత్వం కార్యాచరణ చేసిందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రత్యేక బోధన కిట్లు తయారుచేసి అన్ని కేంద్రాలకు సరఫరా చేశారన్నారు.

కంఠస్త విధానానికి స్వస్తి చెప్పి విద్యార్థుల్లో సృజనాత్మకతకు పదును పెట్టేలా బోధనలు సాగుతున్నాయన్నారు. కృత్యమాలికలు (యాక్టివిటీ బుక్స్) డ్రాయింగ్ పుస్తకాలను ఇచ్చారు. మూడు, నాలుగేళ్లు పై బడిన పిల్లల తో వీటిలో గీతల ఆధారంగా అక్షరాలపై రంగులు వేయించడంతో తద్వార పిల్లల్లో మేధాశక్తి పెంపొందుతుందన్నారు. అంగన్వాడి ఉపాధ్యాయురాలు మీనాక్షి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు జనరల్ నాలెడ్జిపై కూడా దృష్టిపెట్టాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు**







**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** విద్యార్థులు చదువుతో పాటు జనరల్ నాలెడ్జి పై కూడా దృష్టిపెట్టి అన్ని అంశాలపై సమగ్ర పరిజ్ఞానం సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో క్విజ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ క్విజ్ పోటీలలో వివిధ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల నుండి మొత్తం 5 జట్లు పాల్గొన్నాయి. ప్రతి జట్టులో 5 మంది చొప్పున మొత్తం 25 మంది విద్యార్థులు క్విజ్ లో, వ్యాసరచనలో 25 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ హాజరై విద్యార్థులకు ప్రశ్నలు అడిగి, సరైన సమాధానాలు చెప్పిన వారిని అభినందించారు. క్విజ్ పోటీలలో మహాత్మ జ్యోతిబా పూలే విద్యార్థులు మొదటి స్థానంలో నిలవగా, తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు రెండో స్థానంలో నిలిచారు. అలాగే వ్యాసరచన పోటీలలో 'ఏఐ పాత్ర' అనే అంశంపై ఉత్తమంగా రాసిన నికిత, అక్షిత, నికిత, విజయమని విద్యార్థులను ప్రశంసించారు. విజేతలైన వారందరికీ కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు జనరల్ నాలెడ్జిపై కూడా దృష్టిపెట్టాలని సూచించారు. ఇలాంటి క్విజ్ కార్యక్రమం విద్యార్థులలో పోటీ భావనను పెంపొందించడమే కాకుండా, వారి జ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి దోహదపడిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు ప్రపంచ భూమి దినోత్సవానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల ప్రభుత్వాసుపత్రి
## కాంట్రాక్ట్ కార్మికులకు కట్ చేసిన వేతన బడ్జెట్ ను తక్షణమే విడుదల చేయాలి




**వీపనగండ్ల, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు ఆసుపత్రి పడకల సామర్థ్యానికి సంబంధం లేకుండా కట్ చేసిన పది నెలల వేతన బడ్జెట్ ను తక్షణమే విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ టీవీ విపి కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ను డిమాండ్ చేశారు.వీపనగండ్ల ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం పూర్తిస్థాయి వేతనం ఇవ్వాలని, 30 పడకల నుండి 23 పడకల ఆసుపత్రి సామర్థ్యాన్ని తగ్గింపు మంచిది కాదని అన్నారు. యధావిదంగా 30 పడకలకు పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హైదరాబాద్ కోఠిలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన తెలిపి టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ చాంబర్ లో వినతి పత్రాన్ని అందజేశారు.ఈసందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ తెలంగాణ వైద్య విధాన పరిషత్తులు పరిధిలో నడుస్తున్న వీపనగండ్ల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం 30 నుండి 23 పడకలకు తగ్గింపు నిర్ణయం సరికాదని వైద్యశాఖ అధికారుల ఉదాసీనత వైఖరి కారణంగా కాంట్రాక్టు కార్మికులు గత పది నెలలుగా తీవ్రమైన ఆర్థిక నష్టానికి చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 11వేల వేతనం ఆస్పత్రి పారిశుద్ధ కార్మికులకు చెల్లించేదని కానీ పడకలు తగ్గాయని నెపంతో గత పది నెలలుగా కేవలం 7500 రూపాయలు మాత్రమే సదురు ఏజెన్సీ చెల్లిస్తున్నారని 7500 రూపాయలతో జీవనం గడిచేది కష్టం అన్నారు.తక్షణమే అన్ని ఆసుపత్రుల మాదిరిగా యధావిదంగా పడకల సామర్థ్యం పెంచాలని, పడకల సామర్థ్యానికి సంబంధం లేకుండా కార్మికులకు పూర్తిస్థాయి వేతనం చెల్లించాలని, పది నెలల కటింగ్ వేతన ఏరియర్స్ బడ్జెట్ను విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్య విధాన కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ చిన్న చిన్న పొరపాటు కారణంగా కొన్ని ఆసుపత్రులు పడకలు తగ్గాయని ప్రజలు కార్మికులు ప్రజాప్రతినిల విన్నపం మేరకు మళ్లీ యధా విధంగా పడకలు పెంచామని కానీ వీపనగండ్ల ఆస్పత్రి పెరిగిన ఆస్పత్రుల నమూనాల్లో లేకపోవడం అంశంపై విచారణ జరుపుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్,తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంనరసింహ, ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం కార్మికులు వరలక్ష్మి, లింగమ్మ,పార్వతమ్మ, నాగమ్మ పాల్గొన్నారు.

## బాలల హక్కులను సంరక్షించుకోవాలి



**ఇటిక్యాల ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** బాలల హక్కులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బాలల సంరక్షణ విభాగం అధికారి జోగు రవి అన్నారు మంగళవారం ఇటిక్యాల మండలం మునగాల జడ్పీహెచ్ఎస్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాలల సంరక్షణ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల కోసం రాజ్యాంగంలో కొన్ని ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయని, బాలల చట్టాల గురించి వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. బాలల హక్కులను కాపాడాలని, పిల్లలు వారి హక్కులను పొందే విధంగా చూడాలని కోరారు. పిల్లలు వారి హక్కులను స్వేచ్ఛగా అనుభవించే హక్కు ఉందని, వారి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. బాల్య వివాహ నిరోధక చట్టం, బాల్యవివాహం ఎవరైనా చేసుకున్నట్లయితే చేసినట్లయితే ఈ చట్టం ప్రకారం రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా ఉంటుందన్నారు. బాల్య వివాహం చేసుకోవడం ద్వారా వచ్చే నష్టాలను వివరించారు. బాలలపై లైంగిక వేధింపుల చట్టం ప్రకారం అమ్మాయిలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినట్లయితే వారికి కనీసం ఏడు సంవత్సరాల జైలుశిక్ష ఉంటుందన్నారు.అనంతరం గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని కోరారు. బడి మానేసిన పిల్లలు ఎవరైనా ఉన్నట్లైతే వారిని గుర్తించి తిరిగి బడిలో చేర్పించాలన్నారు. మహిళలు, బాలికలు పనిచేసే చోట లైంగిక వేధింపులకు గురైతే 1098, 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పరమేశ్వరి, గ్రామపంచాయతీ సెక్రెటరీ గంగాధర్, ఉపాధ్యాయులు ఉదయ్ కిరణ్, అంగన్వాడీ టీచర్ సరస్వతి, ఆశా కార్యకర్తలు గ్రామ పెద్దలు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

- పెద్దమందడి ఎస్సై జలందర్ రెడ్డి
- మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే మీ కుటుంబం కష్టాల్లో పడుతుంది
- రోడ్డు భద్రతపై ప్రజలకు కఠిన హెచ్చరిక
- ప్రమాదాలను నివారించడమే ప్రధాన లక్ష్యం





**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** పెద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై జలందర్ రెడ్డి, తెలిపారు. మంగళవారం పెద్దమందడి పోలీస్టేషన్ పరిధిలోని ఆల్వాల గ్రామ చౌరస్తాలో పెద్దమందడి ఎస్సై జలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రహదారులపై ప్రయాణించే వాహనదారులను ఆపి, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తులు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెడుతున్నారని ఎస్సై తీవ్రంగా హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని గుర్తు చేశారు. ప్రజలు పోలీసులకు సహకరించి, సురక్షిత రవాణా వ్యవస్థకు తోడ్పడాలని కోరారు.

# జడ్చర్ల మున్సిపల్ కౌన్సిల్ చివరి సమావేశంలో రచ్చ రచ్చ..

- వాడి వేడిగా సాగిన చర్చ, సమావేశం

**జడ్చర్ల, ఏప్రిల్ 21 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ ప్రస్తుత పాలకవర్గం చివరి కౌన్సిల్ సమావేశం మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం అత్యంత ఉత్కంఠ భరితంగా, అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాడివేడి చర్చలతో సాగింది. సభలో పలు అంశాలపై సభ్యుల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది.

**అభివృద్ధి పనులపై కౌన్సిలర్ల నిలదీత :**
పాలకవర్గం పదవీ కాలం ముగుస్తున్న తరుణంలో నిర్వహించిన ఈ చివరి సమావేశంలో వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న పనులు, నిధుల మంజూరుపై కౌన్సిలర్లు చైర్‌పర్సన్ పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డిని నిలదీశారు. గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి కంటే, రాజకీయ విమర్శలే ఎక్కువగా సాగాయని కొందరు సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారంలో వివక్ష చూపారని ఆరోపిస్తూ సభలో నిరసన



తెలిపారు. ప్రధానంగా సిగ్నల్ గడ్డ తాహాసిల్దార్ కార్యాలయం నుండి పాత బజార్ వరకు, పాత బజార్ నుండి బూరెడిపల్లి మీదుగా జాతీయ రహదారి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కౌన్సిలర్లు పట్టుపట్టారు

**మే 6వ తేదీతో ముగుస్తున్న పాలకవర్గ గడువు :** మే 6వ తేదీతో పాలకవర్గం గడువు ముగుస్తుండటంతో ఇదే చివరి కౌన్సిల్ సమావేశం కావడంతో కౌన్సిలర్లు తమ వార్డు సమస్యలను సభ దృష్టికి తీసుకురావడానికి పోటీపడ్డారు. మున్సిపల్ అధికారుల తీరుపై మండిపడుతూ పలువురు సభ్యులు సభ మధ్యలోకి వచ్చి నిరసన తెల



పడంతో పరిస్థితి తీవ్రంగా మారింది. కమిషనర్ లక్ష్మారెడ్డి జోక్యం చేసుకొని సభ్యులను శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అధికారుల తీరుపై మండిపడుతూ పలువురు సభ్యులు సభ మధ్యలోకి వచ్చి నిరసన తెలపడంతో పరిస్థితి తీవ్రంగా మారింది. చివరికి కొన్ని తీర్మానాలకు ఆమోదం తెలుపుతూ, వార్డుకు రూ. 5లక్ష్యలను కేటాయిస్తూ, జడ్చర్ల ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసి సమావేశాన్ని ముగించారు. కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన ఫలితాలు

- ఎంఈఓ జి.సురేష్



**మల్దకల్ ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో భాగంగా, మంగళవారంవిద్యార్థుల చేరికలు పెంపొందించేందుకు మండల విద్యా శాఖాధికారి జి.సురేష్,ఇంచార్జ్ హెచ్‌ఎం రాజేశ్వర్ రెడ్డికలిసి చెర్లగార్లపాడు, నీలిపల్లి గ్రామాలలో విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నుండి 1వ తరగతి,5వ తరగతి నుండి 6వ తరగతికి విద్యార్థుల చేర్పులు సజావుగా జరిగేలా ప్రత్యేక దృష్టి సారించారు. తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి,ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న ఉచిత విద్యా సదుపాయాలు, పుస్తకాలు,యూనిఫారంలు, మధ్యాహ్న భోజనం, స్కాలర్షిప్ ఇతర సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన ఫలితాలున్నాయని, గ్రామాల్లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తూ,ప్రతి బాలబాలికను పాఠశాలలో చేర్పించాలని కోరారు. అంగన్వాడీ నుండి 1వ తరగతి,5వ తరగతి నుండి 6వ తరగతికి విద్యార్థులను మల్దకల్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, మురళీధర్ రెడ్డి, తిమ్మప్ప, అంగన్వాడీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు



**మల్దకల్ ఏప్రిల్ 21(జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఈనెల 22 నుండి 26వ తేదీ వరకు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వి.బ్రహ్మయ్య చారి తెలిపారు. ఈనెల 22వ తేదీన వీర బ్రహ్మ సుప్రభాతం, నామ సంకీర్తనం, సహస్ర నామార్చన, ద్వారపూజ, మంగళ వాయిద్యాలతో యాగశాల ప్రవేశం ధ్వజారోహణం అంకురార్పణం,కంకణ దారుణ,హోమం,దేవత ఆహ్వానం, శ్రీ విరాట్ గాయత్రి, విశ్వకర్మ వ్రతం,హోమం, జరుగును. 23న శ్రీ గోవింద మాంబ సమేత వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం, తీర్థ ప్రసాదములు, అన్నదానం, సాయంత్రం 6 గంటలకు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం, 24 పంచామృత అభిషేకం,బలిహరణం, శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి పల్లకి సేవ, 25న శ్రీ విరాట్ విశ్వకర్మ వీరబ్రహ్మం హోమం, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వ్రతం, అనంతరం స్వామి వారి ఊరేగింపు,భజన కార్యక్రమం 26న వీరబ్రహ్మ సుప్రభాతం, ఉపనిషత్,పారాయణం, పల్లకి సేవ, ధ్వజపటో ధ్యాసనం,నాగవల్లి పరిసమాప్తి జరుగును. స్వామివారి ఆలయ నిర్మాణం కొరకు సహకరించిన దాతలు శాశ్వత కళ్యాణ రుసుము5016 రూపాయలు ఆపై సహకరించిన భక్తులకు ఉత్సవమునకు అన్నదానం కొరకు సహకరించిన భక్తులకు 1016 రూపాయలుచెల్లించిన భక్తులకు ఉత్సవ సమయమున వారి గోత్రనామాలతో అర్చనలు చేయబడును. వారికి స్వామివారి ప్రసాదం శేషవస్త్రాలు ఇవ్వబడును.

# గురుకుల విద్యార్థిని సన్మానించిన మాజీ మంత్రి



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** బుద్ధారం గురుకుల విద్యార్థిని.పల్లవి ఇంటర్ రెండవ సంవత్సరం ఎం.పి.సి గ్రూపులో 1000 మార్కులకు గాను 991 మార్కులు సాధించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వారి స్వగృహంలో పల్లవిని సన్మానించి ఆశీర్వదించారు. తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ గురుకులంలో ప్రతిభ చూపిన పల్లవికి నూతన దుస్తులు బహుకరించారు. ఉన్నత విద్యను అభ్యసించి సమాజ సేవకు ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమములో నందిమల్ల.అశోక్ ,గోపాల్ పేట సర్పంచ్ కర్రోల.స్వప్న భాస్కర్, కౌన్సిలర్.శ్రీకర్ గౌడ్,ప్రేమ్ నాథ్ రెడ్డి, వడ్డెమాన్.రవి,నాగరాజు,జోహెబ్ హుస్సేన్, సయ్యద్. జమీల్, యూసుఫ్, సేనాపతి, విజయ్ సాగర్,రాము, తదితరులు ఉన్నారు.

# ఇంటర్ ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థినీ సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో స్కాలర్స్ కళాశాల విద్యార్థిని మహాలక్ష్మి, ఇంటర్ రెండవ సంవత్సరం బై.పి.సి లో 1000మార్కులకుగాను 993 మార్కులు సాధించడం జరిగింది విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వారి స్వగృహంలో మహాలక్ష్మిని సన్మానించి తల్లిదండ్రులు చంద్రకళ చంద్రమౌళిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉన్నత విద్యను అభ్యసించి సమాజ సేవకు ఉపయోగపడాలని తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమములో నందిమల్ల.అశోక్,ప్రేమ్ నాథ్ రెడ్డి,పవిత్ర భాను ప్రకాష్,నీలస్వామి,వెంకట్ సాగర్,రవి ప్రకాష్ ,నాగరాజు,మోహనా చారి,సేనాపతి తదితరులు ఉన్నారు.

# సీఐ రఘువీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన బిఆర్ఎస్ నాయకులు



**వెల్దండ ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** వెల్దండ మండల ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ రఘువీర్ రెడ్డిని వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతలు కాపాడడంలోనూ, ప్రజలకు సర్వీస్ అందించడంలోనూ ముందుండాలని, అందుకు మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఒకరి నొకరు కోఆర్డినేషన్ గా ముందుకు సాగుదామని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తానని సిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య, మాజీ ఎంపిటిసి హనుమంత్ నాయక్, అల్వాల్ యాదవ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము నాగయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజు నాయక్, సీనియర్ నాయకులు హనుమంతు, గండికోట రాజు, జంగిలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌లో మరో కీలక రాజకీయ పరిణామం

**- బీఆర్ఎస్ పార్టీకి మరో భారీ షాక్‌గా మారింది**

**మెదక్ ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** మైనంపల్లి రోహిత్ డైనమిక్ నాయకత్వంలో మెదక్ రాజకీయ పరిస్థితి వేగంగా మారుతోంది. ప్రజాకేంద్ర పాలన మరియు అభివృద్ధి కార్యక్రమాలతో ఆయన(భారత జాతీయ కాంగ్రెస్ పార్టీని మరింత బలపరుస్తున్నారు. మంగళవారం వార్డు నంబర్ 1 కౌన్సిలర్ రాజవ్వ సంజీవ్ మరియు ఆమె భర్త, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ నాయకత్వం పై పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. ఆయన చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారదర్శక పాలన తమను ఆకర్షించాయని పేర్కొన్నారు. అలాగే, మరెందరో కౌన్సిలర్లు కూడా మైనంపల్లి రోహిత్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేందానికి సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకే మద్దతు పెరుగుతోందని స్పష్టం చేశారు. ఈ పరిణామం మెదక్ లో కాంగ్రెస్ పార్టీ బలపడుతున్నదానికి స్పష్టమైన నిదర్శనం కాగా, బీఆర్ఎస్ పార్టీ క్రమంగా బలహీనపడుతున్నదని తెలియజేస్తోంది. అంతర్గత విభేదాలు, స్పష్టమైన దిశలో లోపం, ప్రజల విశ్వాసం కోల్పోవడం వల్ల బీఆర్ఎస్ ప్రభావం



రోజురోజుకీ తగ్గుతోంది. ప్రస్తుతం మెదక్‌లో బలమైన నాయకత్వం, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న పాలనతో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మరియు నాయకులు విస్తృతంగా మద్దతు తెలుపుతున్నారు.

# అవుసులపల్లి శ్రీ చైతన్య ప్రైవేట్ స్కూల్‌పై స్పందించని డిఈఓ

**- పర్మిషన్ లేకుండా 50 అడ్మిషన్స్ చేసిన యాజమాన్యం**
**- యాజమాన్యం పై కేసులు నమోదు చేయాలి**
**- యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జగన్**

**మెదక్ ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** పుట్ట గొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేట్ స్కూళ్ల పై చర్యలు తీసుకోలేని విద్య అధికారులు వున్నారని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు ఈ సందర్భంగా ఆయన పర్మిషన్ గురించి యాజమాన్యం తో గోడవ పడి జగన్ మాట్లాడుతూ మెదక్ జిల్లా అవుసుల పల్లి గ్రామంలో శ్రీ చైతన్య స్కూల్ నిర్మాణం చేస్తున్న క్రమంలోనే గుట్టుచప్పుడు కాకుండా అడ్మిషన్ చేస్తున్నారని ఆయన అన్నారు. డిఇఓ ఆఫీసు నుంచి గానీ ఎలాంటి పర్మిషన్ లేదనీ అన్నారు. ఎంఈఓ-డిఈఓ చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకకు తగ్గుతున్నారో చెప్పాలని అన్నారు హైద్రాబాద్ బ్రాంచ్ పేరుతో అడ్మిషన్స్



చేపడుతున్నారని అన్నారు ఎలాంటి పర్మిషన్ లేకుండా ఎనిమిదవ తరగతి వరకు క్లాస్ కొనసాగిస్తున్నరని అన్నారు. నర్సరీ ఫీజు 28000 ఎనిమిదవ తరగతి ఫీజు 50000 తీసుకుంటున్నారని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ విద్య అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు

# సమతుల్య ఎరువుల వినియోగం పైన రైతులకు అవగాహన






**వెల్దుర్తి ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** కృషి విజ్ఞాన కేంద్రం కొడిపల్లి మండలం తునికి గ్రామానికి చెందిన శాస్త్రవేత్తలు మండల పరిధి మానేపల్లి గ్రామంలో మంగళవారం శాస్త్రవేత్త ప్రతాపరెడ్డి సమతుల్య ఎరువుల వినియోగం పైన రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. పంటలకు అవసరమైన అన్ని పోషకాలు సరైన మోతాదుల్లో సరైన సమయంలో సరైన విధానంలో ఇవ్వడమే ఎరువుల వినియోగం అని రైతులకు సూచించారు. వరి పంటలో మంచి దిగుబడి రావాలంటే ఎన్ పి కే (నైట్రోజన్ ఫాస్ఫరస్ పోటాస్) తో పాటు సూక్ష్మ పోషకాలు కూడా సరైన మోతాదుల్లో ఇవ్వాలని సూచించారు. ఒకే ఎరువు ఎక్కువగా వేస్తే మొక్క పెరుగుతుంది కానీ దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని తెలియజేశారు. నైట్రోజన్‌అ మొక్క పెరుగుదల ఆకుల పచ్చదనం కోసం మాత్రమే అవసరపడుతుందని సూచించారు. ఒకే రకం ఎరువు వేస్తే మొక్క పెరుగుతుంది కానీ దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని సూచించారు. ఎక్కువ ఇస్తే మొక్కలు ఎక్కువ పెరిగి పడిపోయి తెగుళ్ళు సోకే అవకాశం ఉందన్నారు. ఫాస్ఫరస్‌జూ వలన వేర్లు బలంగా పెరగడానికి తొందరగా మొక్క ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పోటాస్‌ని ఎరువు వలన గింజ పొల్లు పోకుండా గట్టిపడి బరువు పెరగడానికి వ్యాధి నిరోధక శక్తి తట్టుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తదితర ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ చంద్రవేణి సర్పంచ్ సోమప్ప రైతులు పాల్గొన్నారు.

# చెరువు ఆయకట్టును సందర్శించిన ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్ ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** నర్సాపూర్ రాయరావు చెరువు నుంచి పంట పొలాలకు వెళ్లే నీటి ప్రవాహంలో కొన్నిచోట్ల సరైన కల్వట్లు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మంగళవారం ఆ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరా సక్రమంగా జరిగేలా కల్వట్ల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం నర్సాపూర్ పట్టణంలో నూతనంగా ఎంపికైన 70 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి మరియు ఆవుల రాజిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరాజు యాదవ్ కౌన్సిలర్ సరళ ఆంజనేయులు గౌడ్, సుధీర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల అభినందనల వెల్లువ



**పెబ్బేరు ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వివాహ వార్షికోత్సవ సందర్భంగా కాంగ్రెస్ నాయకుల అభినందన వెల్లువ కొనసాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి, పర్యావరణం పట్ల ఎంతో మక్కువ చూపిస్తారని కొనియాడారు. వారి వివాహ వార్షికోత్సవం రోజున ఆడంబరాలకు వెళ్లకుండా, పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలు నాటడం ద్వారా కార్యకర్తలకు, ప్రజలకు మంచి సందేశాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని చైర్మన్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, దయాకర్ రెడ్డి, కౌన్సిలర్లు జములమ్మ, తాటికొండ కృష్ణ,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, బుర్ర ముని రాముల యాదవ్, రాధాకృష్ణ, ఎల్లారెడ్డి, సత్యనారాయణ, లక్ష్మణ్ నాయుడు, యుగేందర్ రెడ్డి, రణధీర్ రెడ్డి, పిచికలపాడు సర్పంచ్ జయన్న, వినయ్ కుమార్. శివ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

**జడ్చర్ల, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** కుటుంబ యజమానిని కోల్పోయిన పేద కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం 'జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద రూ. 20 వేల ఆర్థిక సహాయం అందిస్తోందని జడ్చర్ల ఎంపిడిఓ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023 ఏప్రిల్ 1వ తేదీ నుండి ఇప్పటివరకు, 18 నుండి 59 ఏళ్ల లోపు వయస్సు ఉండి అకాల మరణం చెందిన వారి కుటుంబాలు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉన్న వారు తెల్ల రేషన్ కార్డు, మరణ ధృవీకరణ పత్రం, ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్ మరియు ఐ.కె.పి కార్యాలయం నుండి పొందిన ఎన్.ఓ.సి పత్రాలతో మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఇతర ప్రభుత్వ భీమా పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు దీనికి అనర్హులని, గ్రామ ప్రజా ప్రతినిధులు అర్హులైన వారికి ఈ సమాచారాన్ని చేరవేయాలని ఎంపిడిఓ కోరారు.

## దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం..

**ఎర్రవల్లి, ఏప్రిల్ 20(జనంసాక్షి):** నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ఎర్రవల్లి చౌరస్తాలో మహిళల వ్యక్తిగత అవసరాలు తీర్చడానికై శౌచాలయం (మరుగుదొడ్డు) ఏర్పాటు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు, పరిష్కారం దిశగా ఎన్నో ఆలోచనలు పుట్టిన స్థలం అందుబాటు లేకపోవడంతో



ముందుకు సాగలేదు, ఐతే నూతన సర్పంచ్ గా ఎన్నికైన మహిళ సర్పంచ్ శ్రీమతి అనితకృష్ణసాగర్, దశరథంసాగర్ చొరవతో గత రెండ్రోజుల క్రితం జరిగిన మండల స్థాయి సమీక్షకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా రావడంతో సమస్యను వారి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కారానికి స్థల ఎంపిక మరియు 10 లక్షల రూపాయల నిధులు కేటాయిస్తానన్నారు ఐతే ఈ సమస్యను త్వరతగతిన పరిష్కరించేందుకు ఎర్రవల్లి మండల ఎంపీడీవో మహేష్ నీ కార్యాచరణకు పునుకోమన్నారు.. కలెక్టర్ ఆదేశాల కార్యాచరణలో భాగంగా సోమవారం నాడు జాతీయ రహదారి 44 పోలీస్ అవుట్ పోస్ట్ పక్కన గల 10 వ బెటాలియన్ కాంపౌండ్ గోడను అనుకోని ఉన్న స్థలాన్ని పరిశీలన చేయడం జరిగింది తదుపరి కార్యాచరణ ప్రక్రియను త్వరతగతిన పూర్తి చేస్తునట్టు ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రంగన్న ఉపసర్పంచ్ మద్దిలేటిగౌడ్ గ్రామ పెద్దలు పెద్ద లక్ష్మన్న, రాగన్న,అంజన్, దశరథం సాగర్,రాజేష్ సాగర్,నరసింహ, జైపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ వసతి గృహాలను పరిశీలించిన ఎంపీడీవో దామోదర్



**చిన్న శంకరంపేట్ ఏప్రిల్ 21(జనంసాక్షి) :** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మొదటి రోజు సంక్షేమ వారంలో భాగంగా గిరిజన వసతి గృహాన్ని, ఎస్సీ వసతి గృహాన్ని సోమవారం సందర్శించి హాస్టల్లో ఉన్న శానిటేషన్ వర్క్, టాయిలెట్స్, వంట గదులను, విద్యార్థులు ఉండే గదులను ఎంపీడీవో దామోదర్ పరిశీలించారు. విద్యార్థులకు మేనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? వచ్చే సంవత్సరం వసతి గృహంలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని వార్డేన్లకు సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని చెట్లను విరిగా నాటాలని సూచించారు.

## అకాల వర్షానికి తడిసిన దాన్యంను పరిశీలిస్తున్న తహసిల్దార్ మాలతీ



**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లి లోని కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ మాలతీ మంగళవారం సందర్శించారు. ఆదివారం అకాల వర్షానికి కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం తాసిల్దార్ మాలతీ మాట్లాడుతూ, మండలంలో కామారం గ్రామంలో 15 మంది రైతులకు సంబంధించిన వరి పంట నష్టం వాటిల్లిందని తమకు సమాచారం అందిందన్నారు. వ్యవసాయ అధికారి తన సిబ్బందితో క్షేత్రస్థాయిలో వెళ్లి పంటలను పరిశీలించి పై అధికారులకు నివేదిక అందిస్తున్నట్లు తెలిపారు. కాగా మరో రెండు రోజులు వర్షాలు ఉన్నందున రైతులు ధాన్యంపై టార్పిన్ కప్పాలని సూచించారు. వరి ధాన్యం ఆరబోసి తేమశాతం లేకుండా కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు.

## హతమార్చి నీటి తొట్టిలో పడేసి

**- పొడ్చన్‌పల్లి తండాలో కిరాతకం**



**పాపన్నపేట, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** ఇంటి పెద్దను హతమార్చి నీటి తొట్టిలో పడేసిన విషాద సంఘటన మెదక్ జిల్లా పొడ్చన్ పల్లి తండాలో మంగళవారం వెలుగు లోకి వచ్చింది. పాపన్నపేట ఏఎస్ఐ తుక్కయ్య కథనం మేరకు వివరాలు ఇలా .. పొడ్చన్ పల్లి తండాకు చెందిన మాలోత్ కిషన్ (60) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మద్యం సేవించి ఇంటికి రావడంతో తరచూ ఇంట్లో గొడవలు చోటు చేసుకుంటున్నాయి. సోమవారం రాత్రి కిషన్ మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. ఇంట్లో ఉన్న భార్య మాలి,కొడుకు వినోద్ తో గొడవ చోటు చేసుకుంది. కిషన్ ను అంతమోదిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని భావించిన భార్య,కొడుకు ఆయనను కింద పడేసి చేతులతో బాగా కొట్టారు. మాలి కిషన్ కాళ్లు గట్టిగా పట్టుకోగా వినోద్ కిషన్ గొంతు నొక్కి హత్య చేసి ఇంటి ముందున్న నీటి తొట్టిలో పడేశారు. కొంత సేపటికి అటుగా వెళ్లిన స్థానికులు నీటి తొట్టిలో పడి ఉన్న కిషన్ ను గమనించి బంధువులకు,పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి కూతురు లీలావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ వెల్లడించారు.

## మెదక్ నూతన అదనపు ఎస్పీకి స్వాగతం పలికిన తూప్రాన్ డిఎస్పి

- **తూప్రాన్ పోలీస్ సిబ్బంది**
- **శాంతి భద్రతలపై ప్రత్యేక నిఘా పెట్టాలి**
- **ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలి**
- **ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా సమస్యలను దూరం చేయాలి**
- **పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లవేళలా సేవలందిస్తుంది**

**మనోహరాబాద్ ఏప్రిల్ 21 (జనంసాక్షి):** మెదక్ జిల్లా నూతన అదనపు ఎస్పీకి స్వాగతం పలికిన తూప్రా డిఎస్పి నరేందర్ గౌడ్ భద్రాద్రి కొత్తగూడెం నుండి బదిలీపై మెదక్ జిల్లాకు వచ్చిన అదనపు ఎస్పి విక్రమ్ కుమార్ సింగ్ జిల్లా లోని పోలీస్ అధికారులతో మాట్లాడుతూ శాంతి భద్రతలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు జిల్లాలో నలువైపులా ప్రజల రక్షణ కోసం చట్టాని కి లోబడి విధులు నిర్వహించాలని తెలిపారు గ్రామాల్లో మండలాల్లో పట్టణాల్లో లా అండ్ ఆర్డర్ క్రైమ్‌లను నియంత్రణలోకి తీసుకురావా లన్నారు ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజల సమస్య లను దూరం చేయాలి. ప్రజల భద్రత చట్ట సంరక్షణలో పోలీసులు మరింత సమర్థవంతమైన విధులు నిర్వహించాలని కోరారు. అన్ని రకాల సమస్యలను తొందరగా పరిష్కరించేందుకు పోలీస్



అధికారులు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ సిఐ రంగాకృష్ణ సబ్ ఇన్స్పెక్టర్ గంగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ జన్మదిన వేడుకలో పాల్గొన్న దళిత సంఘ నాయకులు

- **ఊరట్ల శివ కల్లూరి సంజీవ్**
- **జనహృదయనేత దళిత ఆపద్బాంధవుడు**
- **దళితుల పట్ల ఎనలేని కృషి చేస్తున్న చైర్మన్ బక్కి వెంకటయ్య**

**మనోహరాబాద్ ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ గా" బక్కి వెంకటయ్య గారి 59 వ జన్మదిన వేడుకలు కౌడిపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపెట్ లో మెదక్ జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరు సంజీవ అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుల ఊరట్ల శివ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించిన. జన్మదిన వేడుకల్లో కల్లూరి సంజీవ మాట్లాడుతూ రాజ్యాంగపరంగా చట్టపరంగా రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలపై ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి కనిపించిన సదుపాయాలు అమలు జరుపుతున్న నేపథ్యంలో తీరును విచారించి నివేదికలను కులం కుశంగా గవర్నర్కు సమర్పిస్తుంది ఈ నివేదికను పరిశీలన చేస్తారు ఎస్సీ ఎస్టీ కమిషన్ను సివిల్ కోర్టుకు అధికారాలు ఉంటాయి కమిషన్ సమక్షంలో ఉండే ఏవైనా ప్రొసీడింగ్లను ఐపీసీ సెక్షన్ ప్రకారం జ్యుడీషియల్ ప్రొసీడింగ్ మూల్యాంకనం చేయాలి వివిధ ప్రభుత్వ శాఖల నుంచి అవసరమైన సమాచారాన్ని ఎల్లవేళలా పొందవచ్చు దళిత బడుగు వర్గాల దళిత ప్రధాని కం కోసం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎల్లవేళలా పోరాడుతుంది దళితులపై జరుగుతున్న అన్యాయా లను ఎక్కడికి అక్కడ ఎండగడుతూ దళితుల పట్ల ఎనలేని సేవలు చేస్తున్న వెంకటయ్య గారు




ఇలాంటి వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మన్నె బిక్షపతి గారు బేగరి రాములు శీను రవి నిరుడి యాదమ్మ బేగరి లక్ష్మి సుంచు తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోలీకెరీలి

**మెదక్ మున్సిపాలిటీ ఏప్రిల్ 21, (జనంసాక్షి) :** జనగణన - 2027ను సూపర్ వైజర్లు, ఎన్యూమ రేటర్లు బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని జనగణ డైరెక్టర్ భారతి హోలీకెరీ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,జనగణ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, లిసెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్‌లి డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు జనగణనకు సంబంధించిన కిట్లను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ



తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని అధికారులు తెలిపారు. ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి.. నమోదు చేయాలని ఆదేశించారు. అందరి వివరాలు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఎండాకాలం నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీటి బాటిల్ వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ఈ నెల 26 వ తేదీన స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా చేసుకోవాలని ఆదేశించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా ప్రతిమా సింగ్ , మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ,ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పారదర్శక జనగననే లక్ష్యంగా పటిష్ట చర్యలు

- **తెలంగాణలో జనాభా లెక్కల ప్రక్రియపై చురుకుగా పర్యవేక్షణ**
- **రాష్ట్ర సెన్సస్ (జనగణన) డైరెక్టర్ భారతి హోళికేరి**



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 21 (జనంసాక్షి):** చేగుంట మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో జరుగుతున్న ఎన్యుమరేటర్లకు ,సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జనగణన డైరెక్టర్ భారతి హోళీ కేరి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణన మొదటి విడత మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసామన్నారు. ఎన్యుమరేటర్లు ,సూపర్వైజర్లు



క్షేత్రస్థాయిలోకి వెళ్లి 33 రకాల ప్రశ్నలకు సమాధానాలు రాబట్టాలని తెలిపారు. పకడ్బందీగా జన గణన చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, స్థానిక తహసిల్దార్, అధికారులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో చోరీలపై ప్రజలు ప్రవక్తగా ఉండాలి

**- మండల సబ్ ఇన్స్పెక్టర్ సోమేశ్వరి**




**కొండాపూర్ ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** చోరీల నివారణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్ఐ సోమేశ్వరి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.వేసవి కాలంలో పాఠశాలల సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలు పెళ్లిళ్లు, పర్యటనలు, కుటుంబ సభ్యులతో బయటకు వెళ్లడం ఎక్కువగా జరుగుతుందని ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని దొంగతనాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని పేర్కొన్నారు. కాబట్టి మండల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పోలీసులకు సహకరించాలని ఒ ప్రకటనలో సూచించారు. దొంగతనాల నియంత్రణ కోసం ప్రజలు క్రింది సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇంటి బయట లేదా డాబాలపై నిద్రించే వారు మెడలోని బంగారు ఆభరణాలపై జాగ్రత్త వహించాలని ఇంట్లో అధిక మొత్తంలో బంగారం,నగదు ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచడం మంచిది బస్సుల్లో ప్రయాణించే సమయంలో మీ వస్తువులను జాగ్రత్తగా పట్టుకోవాలి అపరిచితులు ఇచ్చే ఆహారం, పానీయాలు స్వీకరించవద్దు. ఊరికి వెళ్తున్నప్పుడు విలువైన వస్తువులు ఇంట్లో ఉంచకుండా భద్రంగా దాచుకోవాలి.బీరువా తాళాలు బయట కనబడే ప్రదేశాల్లో ఉంచకూడదు.ఇంటి తలుపులకు నాణ్యమైన తాళాలు ఉపయోగించాలి,తాళం బయటకు కనిపించకుండా జాగ్రత్త పడాలి.ఇంటి ముందు చెప్పులు ఉంచడం, లైట్లు ఆన్‌లో ఉంచడం ద్వారా ఇంట్లో ఎవరైనా ఉన్నట్టు భావన కలుగుతుందని పేపర్ బాయ్, పాలు వేసే వారికి ముందుగానే తెలియజేయాలి. విశ్వసనీయమైన వాచ్‌మెన్‌లను మాత్రమే నియమించుకోవాలి.ఊరికి వెళ్లే ముందు స్థానిక పోలీస్ స్టేషన్‌కు నమ్మకమైన పొరుగువారికి సమాచారం ఇవ్వాలి.తరచుగా ఇంటి పరిస్థితిగురించి పొరుగువారిని సంప్రదించాలి. బయటకు వెళ్తున్న విషయాన్ని సోషల్ మీడియాలో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దు. ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా భద్రతను పెంచుకోవచ్చు.సీసీ కెమెరా ణు=లను రహస్య ప్రదేశాల్లో ఉంచి, మొబైల్ యాప్ ద్వారా పర్యవేక్షణ కొనసాగించాలి. బయట తిరుగుతున్నప్పుడు, ముగ్గులు వేస్తున్నప్పుడు మెడలోని ఆభరణాలను జాగ్రత్తగా కవర్ చేసుకోవాలి.ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలి.మండల ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే దొంగతనాలను అరికట్టడం సాధ్యమవుతుందని మండల సబ్ ఇన్స్పెక్టర్ సోమేశ్వరి తెలిపారు.


## సంగారెడ్డి జిల్లా టీ జె ఏ వర్కింగ్ ప్రెసిడెంట్ గా దేవరంపల్లి అశోక్



**కొండాపూర్ ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొండాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన దేవరంపల్లి అశోక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తనపై ఉన్నటువంటి నమ్మకంతో నియమించిన చైర్మన్ ఉప్పల లక్ష్మణ్,రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ రావు,రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎంఆర్ గోరీ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి.శ్రీనివాస్,రాష్ట్ర కోశాధికారి కిలీల్ సబ్ గార్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లాలో టీజేఏను బలో పేతం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఆర్థిక సహాయం అందించిన కామారం తండా పాలకవర్గం

**చిన్న శంకరంపేట్ ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** రోడ్ ప్రమాదంలో భర్తను కోల్పోయి ఇద్దరు చిన్న పిల్లల ను పోషించడంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి కామారం తండా సర్పంచ్ హలావత్ మోహన్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ పాలకవర్గ సభ్యులు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడు ముందుండి సహాయం చేయడం తమ బాధ్యత అని తెలిపారు ఈ సహాయం అందించిన వారిలో సర్పంచ్ మోహన్ నాయక్ తో పాటు సెక్రటరీ స్వర్ణలత ఉప సర్పంచ్ విజయ, పాలకవర్గ సభ్యులు జూ మోహన్, చందర్, సుభాష్, శాంతి, సోనియా సుశీల, వినోద్ వారి కుటుంబా సభ్యులు పాల్గొన్నారు



## వెంటనే వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**- రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మైసయ్య యాదవ్**

**శివ్వంపేట ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రమైన శివ్వంపేట లో మాట్లాడారు. రైతులు ఈ రబీ సీజన్ కు సంబంధించి సాగుచేసిన వరిపంట కోతకు వచ్చిన దశలో ప్రస్తుతం ఉరుములు మెరుపులతో కూడిన అకాల వాడగండ్ల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు ఆగమాగంతో వరి కోతలను ప్రారంభించారన్నారు. అయితే రైతులు వరి కోతలు మొదలుపెట్టి పక్షం రోజులు గడుస్తున్నా ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు వారి యొక్క వరి ధాన్యాన్ని దళారులకు విక్రయిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేటట్లు రాష్ట్రం లోని అన్నీ జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని మైసయ్య యాదవ్ డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన వరి ధాన్యన్ని రైతులు నష్టపోకుండా, ఆయా కేంద్రాలకు ఇచ్చిన వరి ధాన్యం నాలుగు రోజుల్లో తూకం వేసి, ధాన్యాన్ని మిల్లులకు పంపించాలని రైతుల పక్షాన మైసయ్యాయాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పరస్పర సహకారంతో పేట అభివృద్ధికి కృషి చేయాలి...

**- మెదక్ డి ఎల్ పి ఓ సురేష్ బాబు**



**పెద్ద శంకరంపేట ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** ప్రజా ప్రతినిధులు అధికారులు పరస్పర సహకారంతో మేజర్ గ్రామ పంచాయతీ పెద్ద శంకరంపేట అభివృద్ధికి కృషి చేయాలని మెదక్ డి ఎల్ పి ఓ సురేష్ బాబు అన్నారు. మంగళవారం పెద్ద శంకరంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులు సర్పంచ్ వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు. పెద్ద శంకరంపేట్ మండల అధికారులు. సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అందరూ కలిసి పెద్ద శంకరంపేట అభివృద్ధికి కృషి చేయాలన్నారు.. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతికుమార్. పేట సర్పంచ్ జంగం రేణుక ఎంపీ ఓ జాకీర్ హుస్సేన్. ఈవో వెంకటరాములు. ఉపసర్పంచ్ రాజు గౌడ్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధి హామీ పనులు తనిఖీ చేసిన డిఆర్డిఓ శ్రీనివాస్



**చిన్న శంకరంపేట్ ఏప్రిల్ 21(జనంసాక్షి) :** మండలంలోని రుద్రారం గ్రామం లో ఈరోజు జరుగుతున్న ఉపాధి హామీ పనుల ను డి ఆర్ డి ఓ శ్రీనివాస సార్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. కూలీలతో ఉపాధి హామీ పనుల విషయంలో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ,సర్పంచ్, ఎంపీవో రాజకుమార్, ,టియే లు గోపాల్, సంపత్ కార్యదర్శి పాల్గొనడం జరిగింది.

## తెర్పోల్ రెండవ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**కొండాపూర్ ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** మండల పరిధిలోని తెర్పోల్ గ్రామ రెండవ అంగన్వాడి కేంద్రంలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి పిల్లలు వారి తల్లిదండ్రులు గ్రామ ఉపసర్పంచ్ మల్లేశం పాల్గొన్నారు అంగన్వాడి టీచర్ మంజుల మాట్లాడుతూ.పిల్లలు తల్లివడిలో నుంచి నేరుగా అంగన్వాడి కేంద్రానికి వచ్చి పౌష్టిక ఆహారము తో పాటు విద్య బుద్దులు ఆట పాటలు ఆరోగ్య సేవలు మంచి నైపుణ్యం గల క్రమశిక్షణ చిన్న మెదడుపై ఒత్తిడి పడకుండావిశ్రాంతిని కూడా పొందుతారని తెలియపరిచారు ఉప సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ అంగన్వాడి- అమ్మ ఒడి ప్రైవేట్ పాఠశాల వద్దు అంగన్వాడే ముద్దు గ్రామ ప్రజలు అందరూ అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని తెలియపరిచారు.తల్లిదండ్రులు మహిళలు అంగన్వాడి కేంద్రంలో అందుతున్న సేవలను గుర్తించి ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మంజుల,ఆయా పుష్పలత,గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులే వచ్చి .. వేడుకలో పాల్గొని

**పాపన్నపేట, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** మండల పరిధిలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇంటి వేడుకలు సందడిగా జరుగుతున్నాయి. కొత్త ఇండ్లతో ఆయా కుటుంబాల్లో వెలుగు సంతరించుకుంది. మంగళవారం నాగ్సాన్ పల్లి గ్రామంలో లబ్ధిదారులైన పి.నర్సమ్మ గృహప్రవేశ వేడుకలో జిల్లా,మండల అధికారులు పాల్గొన్నారు. సకాలంలో ఇంటి బిల్లులు అందుతున్నాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విష్ణువర్ధన్, హౌసింగ్ పీడీ మాణిక్యం,డిఈ ప్రసన్న,ఏఈ అరుణ్ ప్రసాద్ గౌడ్,సర్పంచ్ సుశీల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**తూప్రాన్ ఏప్రిల్ 22 (జనంసాక్షి):** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తూప్రాన్ ఎంపీడీవో సతీష్ గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ తో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామస్తులు, బాటసారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సతీష్, సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ లు కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ కల్పన, ప్రధానోపాధ్యాయులు యాదగిరి,ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు, జిన్న కృష్ణ, పిట్ల వేణు, మన్నె తిరుపతి, సరితా పరమేష్, రేఖా నాగరాజ్,అంగన్వాడి టీచర్లు లావణ్య, స్వర్ణలత, ఐకెపి వివో ఏ సంతోష, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు, ఆశ వర్కర్ ఇందిరా, గోపాలమిత్ర అశోక్, మేకిన్ యువత, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**- ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు**

**- బీ ఆర్ఎస్ నాయకుల సంబరాలు**

**- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంబరాలు**

**- కేక్ కట్ చేసి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**

**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలు బి ఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఈ జన్మ దిన వేడుకలకు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు హాజరై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సంగారెడ్డి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు స్వయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు











# నేడు ఆకునూరుకు సిద్దిపేట పోలీసు కమిషనర్ రాక

**- అన్ని ఏర్పాట్లు చేసిన గ్రామ పంచాయతీ పాలకవర్గం**






**చేర్యాల ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** మన పోలీసు-మన ఊరు కార్యక్రమంలో భాగంగా నేడు బుధవారం ఉదయం 10గంటలకు సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాళ్ హాజరు కానున్నట్లు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి తెలిపారు. మంగళవారం గ్రామంలోని పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో నేరాలు నియంత్రించడానికి గ్రామస్తుల అందరి సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సిద్దిపేట సీపీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సభకు హాజరై రోడ్డు ప్రమాదాల నివారణ, గంజాయి లాంటి మత్తు పదార్థాలు, యువత భవిష్యత్తు, రోడ్డు నిబంధనలు పాటించడం, హెల్మెట్ వాడకం తదితర అంశాలపై గ్రామ యువత, ప్రజానీకానికి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మహిళల కోలాటం, కళాకారుల ఆట పాట, క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో



గ్రామ పంచాయతీ కార్యదర్శి మహ్మద్ కరీమద్దిన్, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు నూనె శేఖర్, అందె లక్ష్మీ, సూర అనిత, జూపల్లి కార్తిక్ రెడ్డి, తాటికొండ శేఖర్ యాదవ్, మహమ్మద్ హైమద్, భూమని భాస్కర్, ఘనపురం బాలనర్సమ్మ, సుంచు హేమ, మంతపురి భాగ్య, స్వర్గం రాజేష్, గ్రామస్తులు బోయిని రాజు, అందే అశోక్, పల్లె కనకయ్య, పాల సాయిలు, కోతి ఆంద్రయ్య తదితరులు ఉన్నారు.

# మహిళా బిల్లుపై విపక్షాలకు చిత్తశుద్ధి లేదు : బిజెపి నాయకులు చీకోటి ప్రవీణ్

**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** మహిళలు మహారాణులు కావాలని దేశ అభివృద్ధిలో మహిళలూ సగభాగం కావాలని భారతదేశ ప్రధాని నరేంద్ర మోది సకల్పంతో పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టి న్నప్పుడు విపక్షాలు అడ్డుకున్నాయని, అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి మహిళల పట్ల నిజాయతీ తెలిసిపోయిందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చీకోటి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా భాజపా జిల్లా పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా చీకోటి ప్రవీణ్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి మెదక్ జిల్లా మీడియా ఇంచార్జ్ చీకోటి ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ మెదక్ మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని నిరసిస్తూ..మహిళా సాధికారతకు అడ్డుతగులుతున్న కాంగ్రెస్ పార్టీ చారిత్రక తప్పిదాన్ని పునరావృతం చేస్తోందని మండిపడ్డారు. పార్లమెంటులో చోటుచేసుకున్న పరిణామాలు కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపాన్ని బయటపెట్టాయని అన్నారు. దేశాభివృద్ధిలో సగభాగమైన మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక బిల్లును అడ్డుకోవాలని చూడటం ద్వారా కాంగ్రెస్ తన మహిళా వ్యతిరేక ధోరణిని మరోసారి రుజువు అయ్యిందని దుయ్యపట్టారు. బయట మహిళా సాధికారత గురించి మాట్లాడే కాంగ్రెస్ నాయకులు, పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందకుండా అడ్డంకులు సృష్టించడం వారి నైతిక విలువల పతనానికి కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం బయట పడిందని చెప్పారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లుకు మోక్షం లభిస్తున్న తరుణంలో, కేవలం రాజకీయ లబ్ధి కోసమే సభను తప్పుదోవ పట్టించడం శోచనీయం, అభివృద్ధికి విఘాతం



కలిగిస్తున్న పార్టీలకు దేశ ప్రజలు గమనిస్తున్నారని మహిళలు చట్టసభల్లోకి వస్తే దేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని విపక్షాలు తెల్సుకోవాలని గుర్తు చేశారు. తమ ఉనికిని కాపాడుకోవడానికే కాంగ్రెస్ ఈ అడ్డంకులు సృష్టిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి మహిళా అభివృద్ధిపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే, ఈ బిల్లుకు బేషరతుగా మద్దతుఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లు పట్ల కాంగ్రెస్ వ్యవహరించిన తీరుపై ఆ పార్టీ నాయకత్వం దేశ మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి, మహిళా రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని మేము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఈర్ల రంజిత్ రెడ్డి, శ్రీనివాస్, శంకర్ , స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాగి రాములు, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, ఓ బి సి మోర్చా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్, వెలుముల సిద్ధిరాములు, మెదక్ జిల్లా మహిళా నాయకులు మల్లిక, మెదక్ కౌన్సిలర్లు ఇప్ప అఖిల ప్రియ, బెండల రాజమణి లక్ష్మణ్ సర్పంచ్ బెండవీణ శైలజ, స్వప్న మహిళా మోర్చా నాయకులు సంగీత, వెలుముల మహేశ్వరి, మౌనిక, లావణ్య, అల్లం మధు తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితరత్న అవార్డు గ్రహీతకు సన్మానం



**చిన్నంబావి, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** దళిత ఉద్యమ స్ఫూర్తిదారుడు దళిత రత్న అవార్డు గ్రహీత దేవని రమేష్ మహనీయుల ఆశయ సాధనలో గత 20 ఏళ్లుగా పనిచేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. దేవని రమేష్‌ను కాంగ్రెస్ నాయకుల గురువారం ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బెక్కెం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దేవని రమేష్ గత 20 ఏళ్లుగా సామాజిక కార్యక్రమాలు చేపడుతూ మహనీయుల ఆశయ సాధనలో పనిచేస్తున్నారని కొనియాడారు. సమాజంలో మార్పు కోసం తనవంతు ప్రయత్నంగా ఆయన చేస్తున్న సేవలకు గుర్తింపుగా దళిత రత్న అవార్డు రావటం సంతోషకరమన్నారు. మారుమూల గ్రామానికి చెందిన రమేష్ జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని రానున్న రోజుల్లో మరిన్ని ప్రోత్సాహకాలు అందుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూర్పుంటి కురుమూర్తి, ఉపసర్పంచ్ శివ నాయుడు, వార్డు సభ్యులు రాముడు, డి ఎన్ కృష్ణ, గుండ కిరణ్ కుమార్, శివశంకర్, సహదేవుడు, స్వాములు, చంద్రశేఖర్, ఆదినారాయణ, చిన్న పుల్లయ్య, రాములు, వెంకట్రాముడు, నరసింహ, చంద్రయ్య పాల్గొన్నారు.



# పార్వతీ పరమేశ్వరుని కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### కోల్కూరు సదాశివుని ఆలయంలో జాతర ఉత్సవాలు పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు



**సదాశివపేట, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** పార్వతి పరమేశ్వరుని కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. మండలంలోని కోల్కూర్ సదాశివుని గుట్ట ఆలయం 21వ రథోత్సవ జాతర ఉత్సవాలలో ఎంపీ రఘునందన్ రావు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ కృపలోనే ప్రజలు సుభిక్షమని, ఆ పార్వతీ పరమేశ్వరుల కృపతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు ప్రజలు సంతోషంగా ఉండాలని ఆ పరమశివుని వేడుకుంటున్నామన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి ఉంటుందని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణం ఆదిత్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొవ్వూరి సంగమేశ్వరు, మండల నాయకులు సారా కృష్ణ,నామ హరీష్, శివ లింగం, కోల్కూరు గ్రామ పెద్దలు సుభాష్ రెడ్డి, మాణిక్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### మర్రికుంట ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో క్రికెట్, హాకీ సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్ ప్రారంభించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి బ్యూరో, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు ఎంతగానో దోహదపడతాయని, అందుకే ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు టాలెంట్ ఫెస్ట్ నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ వనపర్తి మర్రి కుంటలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హాకీ మరియు క్రికెట్ సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్ ఈరోజు నుండి ప్రారంభమై ఏప్రిల్ 29 వరకు కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి కలెక్టర్ పాఠశాల వంటగదిని పరిశీలించారు. వంటగది పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించాలన్నారు. వంటగదిలో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, మెస్ కమిటీకి చెందిన విద్యార్థులు రిజిస్టర్లలో సంతకాలు చేస్తున్నారా లేదా అన్న విషయంపై విచారణ చేశారు. అలాగే సంక్షేమ వారోత్సవాల భాగంగా పాఠశాలలో నిర్వహిస్తున్న క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలను పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి, సరైన సమాధానాలు చెప్పిన వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్ సరస్వతి, పాఠశాల సిబ్బంది, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎస్‌టిపి తరలింపు అభినందనీయం

**అమీన్‌పూర్, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** ప్రజల ఆకాంక్ష మేరకు జనవాసాల మధ్య నుంచి ఎస్ టి పి ప్లాంటును తరలించడం అభినందనీయమని అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాలనీల మధ్యలో ఎస్టిపి ప్లాంట్ నిర్మాణంతో స్థానికులు ఇబ్బందులు పడతారని గత కొంతకాలంగా అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ ఆందోళన చేపట్టిందన్నారు. ఆయా కాలనీల ప్రజలు చేస్తున్న ఆందోళనలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గుర్తించి ఎస్టిపి ప్లాంటును తరలించాలని నిర్ణయించారన్నారు. అన్ని కాలనీల ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**సదాశివపేట ఏప్రిల్ 21(జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కి జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఇంటికి వెళ్లిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, చింతా ప్రభాకర్ కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సుదీర్ఘ రాజకీయా జీవితంలో ఉండాలని, ప్రజాసేవ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించడం దరఖాస్తు చేసుకోండి

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించుటకు వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారుల నుంచి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశాల మేరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డివైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ శిబిరాలు ఈనెల 24 నుండి జూన్ 07 వరకు వివిధ క్రీడా విభాగాల్లో నిర్వహించబడనున్నాయని పేర్కొన్నారు. శిబిరాల నిర్వహణకు అర్హత కలిగిన వ్యాయామ ఉపాధ్యాయులు, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న అనుభవం కలిగిన సీనియర్ క్రీడాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు తమకు సంబంధించిన క్రీడా అర్హతలు, అనుభవం, సాధించిన విజయాలకు సంబంధించిన ధృవపత్రాలు తప్పనిసరిగా జతపరచాలన్నారు. స్థానికంగా ఉండి శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించగలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 23 లోపు జిల్లా ఇండోర్ స్టేడియం, చింతలపేట, గద్వాల లోని జిల్లా క్రీడా కార్యాలయానికి వ్యక్తిగతంగా లేదా పోస్టు ద్వారా అందేలా పంపవలసిందిగా కోరారు. మరిన్ని వివరాలకు దరఖాస్తు చేయు అభ్యర్థులు 8688921546 లేదా 9885479896 నంబర్ ను సంప్రదించవచ్చని డివైఎస్ఓ పేర్కొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో వార్షికోత్సవ సంబరాలు



**మునిపల్లి, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** మునిపల్లి మండలంలోని తాటిపల్లి అంగన్వాడి కేంద్రంలో మంగళవారం విద్యార్థులు వార్షికోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాములు, ఉప సర్పంచ్ మారుతి, పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్ శోభ, రజిత, అంగన్వాడీ హెల్పర్ బుజ్జమ్మ పాల్గొనడం జరిగింది.